# తీరిన సమస్య

రచన:
శ్రీ విశ్వశ్రీ

'ఎవరు చేశారీపని?' బయటనుండి వస్తూ సింహంలా గర్జించాడు నారాయణరావు.

'ఏపని?' ఏమీ తెలియనట్లే భర్త నడిగింది గుణావతి.

'వచ్చిన పెళ్లికొడుకు నచ్చలేదని వెళ్ళగొట్టడం!'

చుట్టూ కూతురు సరోజ, భార్య గుణావతి, అత్త సీతామహాలక్ష్మి నిల్చుని చూస్తున్నారే తప్ప మాట్లాడటంలేదు.

'మాట్లాడరేం?' మరోసారి గర్జించాడు.

'మాకెవ్వరికీ ఆ పెళ్ళికొడుకు నచ్చలేదు గనుక మాకిష్టంలేదని చెప్పేశాం.' అత్త సీతామహాలక్ష్మి అంది. పేరులోనే వుంది మహాలక్ష్మి అని. అలాగే మసలుతుంది. వాళ్ళ స్వగ్రామం తుని. భర్తపోయాక వాళ్లింటి వాళ్ళింటా మసలుతూ పచ్చని సంసారాల్లో చిచ్చురగిల్చి, వాళ్ళు దుఃఖిస్తూంటే ఈ విడకు సంతోషం. తండ్రీ కొడుకులకు, భార్యభర్తలకు అన్నదమ్ములకు మధ్య గిల్లికజ్జాలతో ప్రారంభించి వాళ్ళు విడిపోయి ఒకరి మధ్య ఒకరికి పొత్తుకుదరక కొట్టుకు చస్తూంటే మహదానంద పడుతుంది, ఈ విడ సంగతి తెలిసినగాళ్లు తమ గుమ్మం కూడా త్రొక్కనిచ్చేవారు కాదు. ఇక లాభంలేదీ వూర్లో వుంటేనని తనలో తానుకూడ బలుక్కొని అనకాపల్లి వచ్చేసింది. కూతురింట్లో మకాంపెట్టి కూతురికి నూరు పోస్తూ బాగా తనవేపు త్రిప్పుకొని, అటు కొత్త ఇల్లు కట్టాలనే ఉద్దేశాన్ని అల్లునిలో మేల్కొల్పి పెద్ద సహాయంచేసే దానిలా రెండువేలు వడ్డీకి అప్పిచ్చి మంచి చేసుకుంది. దేవతలాంటి వియ్యంకురాల్ని యింట్లోంచి వెళ్ళగొట్టింది. రెండుసంవత్సరాలు. పార్వతమ్మ చాల మంచిది. అత్త చెప్పేదుమాటలకు లొంగి డబ్బు వడ్డీకిచ్చింద నే అభిమానంతో వేదవాక్కులా పాటించి తల్లి పార్వతమ్మను వెళ్లగొట్టాడు. ఇతరులకు కష్టంవస్తే తనకి వచ్చినట్లే బాధ అనుభవిస్తూంది; సహాయంచేసి వూరడిస్తుంది. సుఖదుఃఖాలలో తనూ పాలుపంచుకొని అందరి తల్లో నాలుకమల్లే మసలుతూంది. ఆవిడంటే అందరూ ఇష్టపడేవారే. సీతామహాలక్ష్మి అంటే మెటికలు విరిచి 'తూ!' అని వుమ్మేశారు. ఇంటినుండి వెళ్ళగొట్టిన సమయంలో పాపం ఎదురింటి బంగారమ్మవద్ద వంటచేసి గడిపింది. లోకుల మాటలకు భయపడి ఎంతో భక్తి వున్నవాడిలా నారాయణరావు తల్లిని యింటికి తెచ్చాడు.

నారాయణరావు స్వతహాగా చాలా మంచి మనిషి. ఒకరికి ప్రాణాలివ్వమన్నా ముందు వెనుక లాలోచించకుండా యిచ్చేస్తాడు. కాని స్వచ్ఛమైన తన మనస్సుకు, భార్య చెవిపోతకు. అత్తమాటలకు మసిపూసి పాడుచేసుకున్నాడు. ఒకో విషయంలో మాత్రం బాగా రెచ్చిపోతాడు. ఈ విషయంలో కూడా అలాగే జరిగింది.

'కారణం?' అత్తగార్ని నిలదీసాడు.

'అందంగా లేడు!' ముక్తసరిగా అంది.

'ఆస్తి లేదుట!' వంత పాడింది భార్య గుణావతి. పేరుకే తప్ప ఆమెలో వన్నీ దుర్గుణాలే జీర్ణించుకొని వున్నాయి. కొత్త ఇంట్లో ఒక గది, పంచపాళీ అద్దెకిస్తూ, ప్రతీదానికి తప్పంటూ కించపరుస్తూ వాళ్ళమన పత్త్వాలు ఆస్తిపాస్తులు తెలుసుకోవటం, వాళ్లు పచ్చిగా వుంటే అగ్గిపుల్ల లేకుండా వారి మధ్య నిప్పురగిల్చి ఇంటినుండి వెడల గొడ్తుంది.

'తోడి కోడళ్లున్నారట!' తన నెక్కడ సాధిస్తారో నే భయంతో అంది సరోజ-తల్లి అమ్మమ్మలమాటలకు కూడూ పసనన్నలా తలాడిస్తూ దాళ్ళు చెప్పే మాటలే వేదవాక్కుల్లా తలచి, జబ్బుపడ్డప్పుడల్లా నా నమ్మనొక సేవజేసిన ఉత్తమురాలు. ఇప్పుడు జబ్బొస్తే 'అమ్మో నాకు భయం!' అని తప్పుకుంటుంది.

'తెల్లగా లేడట బాబూ ఆ కుర్రాడు!' వాళ్ళు వన్ని వుంచుకున్న ఉచ్చు తెలియని అమాయకురాలు పార్వతమ్మ అంది.

'ఇంకా!' రెట్టించాడు. ఈరోజు వీళ్లకి సరైన బుద్ధి చెప్తే కాని లాభంలేదని మనస్సులో దృఢసంకల్పం చేసుకున్నాడు.

'అన్నలున్నారట!' అత్త అంది.

'తల్లి దండ్రులిద్దరు అంత ముసలివాళ్ళు కాదు.' ఏదో కొర్కెతో అంది గుణావతి.

'సరే, ఇంతకీ యిది మీకు నచ్చక తిరగొట్టేరన్న మాట?' అన్నాడు ఏదో ఆలోచిస్తూ.

'అవును!' ముగ్గురు ఏక కంఠంతో పలికారు.

సిగ్గులేదూ అలా చెప్పటానికి!' పిడుగులు వర్షించినట్లున్నాయా మాటలు.

ఆదిరి పోయారు,

మీకే సంబంధం నచ్చింది కనుక? ఈ సంబంధం నచ్చటానికి సిగ్గేనా వెయ్యటంలేదు చెప్పుకోటానికి, నచ్చలేదుట, నచ్చలేదు? ఎందుకు నచ్చలేదు? పెళ్లికొడుక్కి కన్నులంకా, కాళ్లంకా? ఏం లేదే? మీ మనస్సులో కొన్ని ఆశలు గూడుకట్టుకున్నాయి. అవి నెఱవేరేవరకు మీకు ఎన్ని సంబంధాలు వచ్చినా నచ్చవు, అక్కర్లేదు! అంతే కదూ? మీ కోర్కెలతో మీరే నాశనమవుతారు. అసలు అధః పాతాళానికి త్రొక్కటానికే గాని ఆకాశానికెత్తటానికి గాదు. ఆశలున్నా తీరేలా వుండాలి. గొంతెమ్మ కోరికలతో దాని జీవితాన్ని నాశనం చేసేది మీరు! దానికి చెవిలో వూది సంబంధాన్ని తిరగొట్టించేది మీరు! మీరు రాక్షసులుకానీ మనుషులు కారు!'

మాకు నచ్చలేదన్నాం, దానికి యింత రాద్ధాంతం దేనికి? ఇష్టంలేని పెళ్ళిళ్లుచేస్తే అదేమన్నా సుఖపడుతుందా? దాని జీవితాన్ని దుఃఖ భాజనం చేయటం యిష్టంలేక తిరగొట్టాం. ఏ తల్లైనా కూతురు సుఖాన్నాశిస్తుంది కాని కష్టాన్నాశించదుకదూ?' దాని కన్నీటిని మొఖం ప్రక్కకు త్రిప్పుకొని తుడుచుకుంది గుణావతి 'ఏదీ నువ్విలా నా మొహంలోకి చూసి నిజం పలుకు! నీకూతురు సుఖాన్నాశించిననాడు ఈపాటికే దానికి వివాహమే అయిపోను. కాని మీరు మనుష్య ప్రవృత్తినే మరిచారు. ఇరవై య్యేళ్లొచ్చాయి గదా దానికి, నీ నెత్తినొక గుదిబండవుంది, వదుల్చుకుని చేతులు కడుక్కోవాలనే కోరిక వుందా? ఉంటే ఈ మూడు సంవత్సరాలనుండి వచ్చే సంబంధాల్ని ఎందుకు తిరగ్గొడ్తున్నారు. ఏదోవంకతో? వచ్చిన ఇన్ని సంబంధాల్లో ఏ ఒక్కటీ నచ్చలేదంటే దాని క్కారణం? మనస్సులో ఏదో వుంచుకొని నాటకమాడుతున్నారు. లేకపోతే కూతురి సుఖాన్నాశించే తల్లి నీలాగే, పెళ్ళికెదిగిన కూతురి కొచ్చే సంబంధాల్ని తిరగ్గొడ్తూ, గొంతెమ్మకోరికలను కోరుకుంటూ, భర్తని కష్టపెడుతూ వుంటుందా? మాట్లాడరేం? మీకెందుకు నచ్చలేదో ఈ మూడుసంవత్సరాలనుండి వచ్చిన సంబంధాలు నాకు చెప్పు ఆలకిస్తాను!. నిప్పులు కురిపించాడు.

భర్త ఎప్పుడూ అంత రౌద్రాకారంలో వుండగా చూడని గుణావతి గజగజ వణకిపోయింది. అయినా ఏదో చెప్పటానికి నోరు పెగల్చింది.

'ఇంత కోసం ఏప్పుడూ చూడలేదు, నేను చేసుకున్న మచ్చిక ఈ విషయంలో రూపుమాపిపోతుందేమోనని,



చిన్ని బ్రదర్స్‌వారి "అమ్మకోసం" చిత్రంలో అంజలీదేవి, కృష్ణంరాజు.

ఇలాంటి వాడికి రెండువేలు ఎందుకు కప్పిచ్చావ్రా భగవంతుడా? ఇలాంటి కోపమే ఎప్పుడో ప్రదర్శించి 'నీకు తాకీ కాలేను! నువ్వు నా కప్పుడిచ్చావ్?' అనే స్త్రీ! తన గతేం కాను? తన డబ్బు!' లోలోపల చెంగ పట్టుకుంది సీతామహాలక్ష్మికి.

సరోజ తండ్రికోపానికి బిక్కపోయి ఒకమూల నిల్చుంది!

పార్వతమ్మ కొడుకుని సముదాయిద్దామనే తలంపుతో 'అబ్బాయ్! ఎందుకంత కోపం? మెల్లగా చెప్పక' అంది.

'నువ్వూరుకోమ్మా! వీళ్ళకి తగినట్లు బుద్ధి చెప్తేగాని లాభం లేదు. వేషాలేస్తున్నారు. సంబంధాలకు తిరగలేక చచ్చేది నేను. ఇది బాగుందని తెచ్చేవాటి నన్నిటిని వెనక్కిపంపేస్తున్నారు. ఎక్కడికని వెళ్ళనూ? ఎన్నని తేనూ? ఆడదాని పెత్తనం సాగనిస్తే చివరకు మిగిలేది చేతికి చిప్పా? పరువుప్రతిష్టలు మంటిగలపటం, బంధువులకు దూరమవటం వాళ్ళిలా ప్రవర్తించేటే బంతి కాక మరేమవుతుంది?'

'వారొక్కరున్నారని అందర్నీ అలా దుయ్యబట్టలుం సబబు కాదురా!' పార్వతమ్మ అంది.

'వీరిగురించే!' మంచివాళ్ళున్నా, యిలాంటి చీడపురుగులు చేరి వాళ్ళను పాడుజేస్తారు. పాడుచేసేవరకు నిద్రపోరు. అసలు నిద్రపట్టదు. రాత్రి పగలూ ఎలా పాడు చేసేద్దామా...అనే యోచనతో అసలు నిద్దేపోరు? భార్యా, అత్త కూతుర్ని చీడపురుగులతో పోల్చాడు విని గిన ప్రాణంతో.

అత్తగారు మూతి విర్చుకుంది.

'కుర్రవాడు తెల్లగా, అందంగా లేడు. ఆస్తి లేదు, ముసలివాళ్లు కానితల్లి దండ్రులున్నారు; ఆడబడుచులున్నారు. పల్లెటూరు. అంతగా చదువుకోలేదుట.' తన కూతురికి అక్కరలేని కారణాలన్ని ప్రేలెత్తి చూపింది.

'సరే నీవు చెప్పినవన్నీ బాగానే వున్నాయి. వాళ్ళని ప్రేలెత్తి చూపావు కదూ? ఆ ప్రేలే నీవైపు త్రిప్పుకో. నీలో లోపాలు గుర్తించు. అప్పు డెవరు గొప్పో తెలుస్తుంది. ఏన్ను వివాహం చేసుకునేటప్పటి అన్నీ చూసుకొనే చేసుకున్నానా? నాలో ఇవన్నీ వున్నాయా అప్పుడు? తల్లిదండ్రుల ఇష్టప్రకారం 'ఊ!' అన్నాను.

అయిపోయింది. నువ్వు దానిపాలిట శత్రువులా తయారయ్యావ్? కాకపోతే ఏమిటిదిఏ ఒకరి తప్పులెంచినప్పుడు మన తప్పులు కూడ గుర్తించుకోవాలి; గ్రుడ్డిగా ప్రవర్తించకూడదు. అయినా కుర్రాడు అందంగా తెల్లగా వున్నాడనుకో, చదువుకున్నవాడు, ఆస్తిహోదా కలవాడు. ముసలి తల్లిదండ్రులున్నారనుకో, మన అమ్మాయి వాళ్ళింట్లో పాదమెట్టగానే వారు మరణిస్తే మన అమ్మాయేగా ఆస్తంతా, తోడికోడళ్లు, బావమరదళ్ళూ లేకపోతే అనుభవిస్తుందనే ఆశతో వున్నారు. పట్నంలో నివసిస్తున్నాడనుకో, అటువంటి మన నల్లమ్మాయి నచ్చుతుందనే నమ్మకం ఏమిటి? వివాహం చేసుకుంటాడనే ఆ శేది? పోనీ నచ్చింది; వివాహం చేసుకుంటానంటాడు. అప్పుడు......'

'తఫీమని వివాహం చేసెయ్యడమే!' ఎంతో తేలిగ్గా అనేసింది అత్త.

'మాటంటే అంత తేలిగ్గా అనగలిగారు- కాని వివాహం చేయాగలగటం చాల కష్టం!'

ఎందుకు కష్టమో ఎవరికీ అర్థం కాలేదు. ఒకరి మొహాలు ఒకరు చూచుకోసాగారు.

'ఏం, అలా ఒకరి మొహాలొకరు చూసుకుంటారు? పాతిక వేలో యిరవై వేలో కట్నం అడుగుతాడు! అప్పుడు? ఇస్తారా? మానారా? అన్నీ వున్నాయిగా మరి? అయినా మనకు ఆస్తి లేదు. అంతకట్నం యిచ్చుకోలేం. అయినా మగపుర్రాళ్ళు ఈ కాలంలో ఎం. ఏ. లు, బి. యేలు చదివారంటే ఎందుకూ? కట్నందోసంమే తప్ప జ్ఞానంకోసం కాదు. పెద్ద గొప్పగా డిగ్రీ వుంటుంది. కాని అసలు చదువు సున్న! తనకొక్క ఉద్యోగం దొరికేవరకు తనని పోషించమంటాడు. ఇంతా కష్టపడి పెళ్ళి చేస్తే అప్పుడు మనగతి? అల్లుడే కదాని పోషిస్తామా మానామా? కనుక యివన్నీ తీరనికోరికలు-వాటి నలా అడుగంట నీయటమె మంచిది మన ఆస్తెంత? మనహోదా ఏమిటి? ఒకరి అంతస్తుతో సరి తూగగలమా? లేదా? అని పరిశీలించుకోవాలి. కోరికలనేవి వుంటాయి. కానీ తీరనివి వుంటాయి; తీరేవి వుంటాయి.

ఈ కాలంలో ఆడకూతురుండటమే తీరని ఒక సమస్య అందులోను పెళ్లీడు కెదిగి వున్నదంటే గుండెలమీద దంపటి, పెళ్లి కెదిగి కూర్చున్న ఆడకూతుర్లకు పెళ్ళిళ్ళు

చేయలేక, సంబంధాలకోసం తిరగలేక, తిరిగి చక్కనివి సంపాదించి నా కట్నం కానుకలవద్ద బెడిసి మంచినీళ్లు సహితం త్రాగకుండా, కట్నం అనే తీరనిదాహంతో దాంతో తీర్చుకోలేక వెళ్లిపోయే వారెంతమంది లేరు! కూతురి వివాహానికి చెయ్యలేనంత అప్పుచేసి తీర్చలేక కొంపా గోడూ అమ్మేసుకుని, ఋణాన్ని తీర్చేసి, గౌరవాన్ని కాపాడుకొని కూటికి లేకపోయినా ఆత్మ సంతృప్తిచేసుకునే వాళ్లెంతమంది? ఎలాగోలా ఒక అయ్య చేతిలో పెట్టి తమ బాధ్యత వదుల్చుకుందామని, కంటికి నిద్ర లేక ఆలోచిస్తూ బాధననుభవించే తండ్రు లెంతమంది? మీకీవన్నీ ఏం తెల్సు? నేటి పరిస్థితుల దృష్ట్యా వరకట్నం అమలు జరిగింది కాని చీకటి బజారులో కట్నాలసంఖ్య పెరిగిపోతుంది. కట్నం అనే ఇనుపపాదాలక్రింద నలిగిపోయిన కుటుంబాలు ఎన్ని లేవు! రక్తమాంసాలతో చెమటోడ్చి కష్టపడి సంపాదించిందంతా పుత్రికతో సహా సమర్పిస్తే దాన్నంతా బూడిదలో పన్నీరువా ఏదో సంకపెట్టి, వేశ్యలకు లోనయి, వాళ్ళ ప్రవర్తన బాగులేదనే వంకతో భార్యా రత్నాన్ని వదిలేస్తున్నారు; విడాకు లిస్తున్నారు.

ఇదంతా ఆలకిస్తూ బొమ్మల్లా నిలుచున్నారు. గుణవతి అంది 'మీ కెందుకు, మీ రూరుకోండి! దానికి నేనే మంచి సంబంధం చూస్తాను.'

'అలాని అన్నావనే నోరు మూసుక్కూర్చున్నాను ఒక సంవత్సరం ఫలితం శూన్యం. ఎన్ని సంవత్సరాలూరుకున్నా నీ తత్వం అంతే! మారదు. మన ఎదురింటి బంగారమ్మకున్న కోరికలన్నీ నీకు కలిగాయి. వాళ్ళకు కలిగాయంటే సబూగా వుంది. తగినంత ఆస్తి వుంది. ఎన్ని ఆశలున్నా డబ్బుతో నెరవేర్చుకో గలరు. మనం? నిన్నగాక మొన్న అరిదరి మంచితో పైకి రాగలిగాం! వాళ్ళ పెద్దకూతుర్ని కాకినాడిచ్చారు. ఆస్తి, ఒక్కడే తప్ప ఆవిడ కితర బాధలేం లేవు. బంగారమ్మ తెలివైంది డబ్బు గలది కనుక అన్నీ కుదిరాయి. పెద్ద కుమార్తె వెళ్ళి ఆ కుటుంబంలో పడింది. రెండో ఆమె చూశావా? అత్తారింటిలో కాలెట్టిందో లేదో మూడోనాటికల్లా అత్తను అమాంతం మింగేసింది. బావమరదళ్లున్నారు; మామగారున్నారు. మరి పెద్దావిడలా కుదిరిందా ఈవిడకీ? అదంతే! మూడో అమ్మాయి ఉన్నాదంటే అలాంటి సంబంధమే రావాలని ఎదురు చూస్తున్నారు. ఏమో, ఎలాంటిది వస్తుందో!

మొన్న నువ్వు సరోజినిని తీసుకుని పేరంటానికెళ్తే అక్కడేమన్నారు చెప్పు! నాకు తెలీదనుకోకు! ఇలాంటి ఎదిగిన అమ్మాయిని చూస్తే ఎవరేనా అలానే అనుకుంటారు. మీ కోడలా అని అడిగేరు. అంతేనా? దాన్ని బట్టయినా గ్రహించి సిగ్గుపడిరి, దానికోర్కలు విడిచిపెట్టి నేను చెప్పినట్లు ఈసారి తెచ్చిన సంబంధాన్ని ఖాయపర్చారా? సరే! లేదా? నాజీవితంలో దానికి సంబం



ఎం.వి.ఆర్. మూవీస్ వారి

''బొమ్మలాట''లో

నాగేష్-చో.

ధమంటే చూడును! ఇంత కఠినంగా ఎందుకు ప్రవర్తిస్తున్నానో తెల్సుకో! ఎంత ప్రాణంవిసిగితే యిలా అన్నానో, యింత చెప్పానో అర్థం చేసుకోండి' అంటూ సరోజువద్దకు వచ్చాడు.

'సరోజా, నువ్వు చిన్నపిల్లవు కావు. ఇరవై సంవత్సరాల నవయువ్వనివి. ఒకరిమాటలు ఆలకించి వారు చెప్పినట్లు నడుచుకునదలుచుకుంటున్నావేమో? ఆకే పిచ్చితనం అలానడుచుకున్ననాడు నీ జీవితాన్ని నువ్వునాశనం చేసుకున్న దానివవుతావు, నీకీవిషయాలు అర్థమయే డెప్పుడు? చదువా అంటే ఫర్డుఫారంతో ఫుల్‌స్టాప్ వుంచావ్. తెలియకపోతే తెలుసుకోవాలి. చెప్పేవన్నీ చేసేవన్నీ ఆలోచించి చెయ్యటం నేర్చుకోవాలి స్వతహాగా, అంతేగాని ఒకరు చెప్పినట్లు నడుచుకోవటం మన తెలివి తక్కువతనాన్నే ఋజువు చేస్తుంది. నీ వివాహవిషయంలో చూస్తే అమ్మ, అమ్మమ్మల మాటలపై నడుచుకోవాలనుకున్నావ్. అదే పొరపాటు. ఇక్కడ జరిగినట్లు మీ అత్తారింటివద్ద జరగదు. కొన్ని కారణాల వల్ల వీళ్లు నీ భర్తను దూరం చేసుకోమంటారు అలా చేసుకుంటావా? అత్తా మామల్ని సాధించమంటారు సాధిస్తావా? కాపురాన్నొదిలి పుట్టింటికి రమ్మంటారు, వచ్చేసి వుండిపోతావా? నాకాపురాన్ని వాళ్లవల్ల చినికి చినికి గాలివాన చేసుకుంటావా? అప్పుడు నీగతి? ఆలోచించు! భర్తకి అత్తమామలకు దూరమై అమాయికంగా వీళ్లమాటలు నమ్మి మూడు పువ్వులా ఆరుకాయలా వున్న సంసారాన్ని నాశనం చేసుకున్నదానివై దుఃఖిస్తావ్; దానిక్కారణం? వీళ్లు! ఈ విషయంలో నీకు మప్పినవాళ్ళు ఆ విషయాల్లో మప్పకపోరు. ఇప్పటికైనా కళ్లు తెరచి మసలుకో, పసిపాపలా వుండటానికి ప్రయత్నించకు! బుద్ధిలేదూ వీళ్ళమాటలు వినటానికి ఉప్పూకారం తినటంలేదూ? వాళ్ళని ప్రతిఘటించటానికి? ఎందుకు భయం? ఎదురు నిల్చో! నీకు జరుగుతుంది.' మెల్లగా నచ్చచెబుతున్నట్లు చెప్పి దూషించాడు. సరోజ గించిన తలెత్తలేదు మరి.

కొడుకు ప్రజ్ఞకు తల్లిలోలోనముగ్ధురాలై 'ఈదెబ్బతో వివాహం జరగటం ఖాయం' అనుకుంటు ఇతనేమనాౖ విరుచుకు పడతారు దెయ్యాల్లా! కుమార్తె వివాహ విషయంలో నారాయణరావు ఎదురు తిరగటం చూసి సంతోషించింది.

గుణావతి, సీతామహాలక్ష్మి కొయ్య బొమ్మల్లా మారి బయటకు వెళ్ళే నారాయణరావునే చూస్తుండిపోయారు.

* * * *

ఘొల్లున ఏడ్పులు వినిపిస్తుంటే మెలకువలో పడ్డాడు నారాయణరావు. కళ్ళు నులుముకుంటూ లేస్తుండగా కాళ్లకేదో తగిలింది. చూశాడు. ఒక కవరుంది. అందుకుని చింపి చదువ సాగాడు.

పూజ్యులైన నాన్నగారికి--



రేఖా అండు మురళీవారి "కథానాయిక మొల్ల"లో శ్రీ రామచంద్రరావు, అభినేత్రి గీతాంజలి.

## సరోజ నమస్కృతులు

నాన్నా! నిన్నటి సాయంత్రం మీరు పలికిన మాటలన్నీ నగ్నసత్యాలు. స్వశహాగా ఆలోచించి ఏపనిచేయనివాడు ఎందుకూ పనికిరాడు. చివరివరకు ఒకరిపై ఆధారపడి గడపవలసినదే! ఇది నిజం: రాత్రంతా మీరు పలికిన పలుకులే చెవుల్లో గింగిరుమన్నాయి. ఒకదారి చూపిస్తున్నట్లుగా కనిపించాయి. ఆలోచనల్లో సతమతమయ్యాను. ఇంతవరకు నాలో ఏదో మూల నిద్రాణమైయున్న ఆ జ్ఞానశక్తి చివరికీవిధంగా నిశ్చయానికి పురికొల్పి చేయూత నిచ్చింది. మీరేం కంగారు పడకండి మీరు మొన్న చూచిన సంబంధం నాకిష్టమే. నే నిపుడు వెళ్లేది వారింటికే ఇరువురం వివాహం చేసుకుని ఆశీర్వాదం పొందటానికి వస్తాం. పెద్ద అట్టహాసాలతో నావివాహం జరగటం, కట్నం చదివించి అప్పులపాలవటం నాకిష్టంలేదు. మీరన్నట్లు మన ఆస్తెంత? తాహతెంత? మనకు తగినట్లు మనం నడుచుకోవాల. ఇవి కాని వడబోసిన సత్యాలు, కట్నం ఎంతపుచ్చుకుంటారు? అని నిర్మొగ మాటంగా అడిగిన అమ్మప్రశ్నకు కట్నమే తీసుకోనన్నారు. కాని కట్నం యివ్వకుండా పెళ్ళేమిటి? అని అమ్మ ఉద్దేశం! నాకీ సంబంధమే యిష్టం త్వరలో భార్యాభర్తలం మీ పాదాలముందు వాల్తాం. అమ్మవాళ్ళకి యిది చూపించి పూరడించండి! మా పెళ్లిగుడిలోనే జరుగుతుంది.

సరోజ

చదివి గాఢంగా నిట్టూర్చాడు. 'తల్లీ! నీలో యిలాంటి నిద్రాణమైయున్న శక్తులెన్నో? వాటికి ప్రేరేపణలేక అవలాగే వుంటున్నాయి, నాకు నచ్చిన పనిచేసావు. నాకు ఈమూడు సంవత్సరాలనుండి తీరని సమస్యగా పరిణమించి నీవు నాసమస్య తీర్చావు,' అనుకుంటూ ఏడుస్తున్నజారి వద్దకు వచ్చాడు.

'ఏమండీ, సరోజ కనబడటం లేదండి!' బావురుమంది గుణావతి.

రాత్రంతా తీవ్రంగా శూలాల్లాంటి మాట వింటే ఎవ ఎవరైనా వుంటారేంటి? ఏనుయ్యో గొయ్యో చూసుకొని వుంటుంది! నా మనవరాల్ని పొట్టిన పెట్టుకున్నారు అత్త సాధింపు మొదలెట్టింది.

'చూడరా, నీవు చేసినవని ఎంతదాకా దారితీసిందో!' కళ్లు తుడుచుకుంది తల్లి పార్వతమ్మ.

'నోర్ముయ్యండి! శుభమా అని అది పెళ్ళిచేసుకోవటానికి వెళ్తే ఈ ఏడ్పులేంటి; పెడబొబ్బలేమిటి?'

'పెళ్ళా? ఎవరితో? ఎక్కడ?' ఆతృతతో అడిగారంతా.

'మొన్న వచ్చిన సంబంధమే ఖాయంచేసుకొని గుళ్లో వివాహం చేసుకుని వస్తుంది. ఆశీర్వదించాలి మనం వాళ్ళూరే వెళ్లింది. అదొచ్చాక సాధింపులుకాని మాటలు విసరటం కాని మొదలెట్టారా? ముక్కలుక్రింద నరికి పారేస్తాను! జాగ్రత్త!!' హెచ్చరించాడు నారాయణరావు.

'మంచి పనిచేసింది!' తనలో అనుకుంది పార్వతమ్మ.

'పులిపిల్ల కడుపుని పులిపిల్లే పుడ్తుంది!' సంతోషించాడు నారాయణరావు.

తమ ఆశలు నెరవేరలేదని కుమార్తె చేసిన పనికి గుణావతి, ఆమెతల్లి సీతామహాలక్ష్మి నిశ్చేష్టులయ్యారు.




# కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

[స్థాపితము 1933]

విడి ప్రతి ... 25 పై.

సంవత్సర చందా ... రూ 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాతమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్స్‌లోనూ దొరకును.